# స్వర్ణప్రాసనకు రోజురోజుకు పెరుగుతున్న అపూర్వ స్పందన...

### స్వర్ణ ప్రాసన వల్ల అనేక ప్రయోజనాలు... స్వర్ణప్రాసన అమృతంలా పని చేస్తుంది... డాక్టర్ గంప లక్ష్మీ నరేష్



కోరుట్ల ఏప్రిల్ 07 (వుదయం ప్రతినిధి) కోరుట్ల పట్టణ కొత్త బస్టాండ్ వద్ద గల కోరుట్ల దేవా ఆయుర్వేదిక్ హెల్త్ కేర్ సెంటర్ లో స్వర్ణపాసన శిబిరాన్ని ప్రతినెల పుష్యమి నక్షత్రము రోజున నిర్వహిస్తుంటారు ఈ స్వర్ణ ప్రాసన చుక్కలను పుట్టిన మొదటి నెల నుండి 16 సంవత్సరాల పిల్లలకు వినియోగిస్తున్నారు స్వర్ణప్రాసన యొక్క ప్రయోజనాలు మేధస్సు జ్ఞాపకశక్తి గ్రహించే శక్తి మెరుగుపరుస్తుందని శారీరక బలం సత్వను పెంచుతుందని రోగనిరోధక శక్తిని పెరుగుదలను పెంచుతుందని శారీర కణజాలాలను పునరుజ్జీవింప చేస్తుందని తరచుగా వచ్చే ఇన్ఫెక్షన్ నుండి రక్షణ కల్పిస్తుందని వెచ్చదనం జీర్ణక్రియ ఆకలిని ప్రోత్సహిస్తుందని ఇట్టి స్వర్ణ ప్రాసన శిబిరాన్ని సోమవారం నిర్వహించగా స్థానిక పట్టణ పరిసర ప్రాంతాల నుండి సుమారు 200 మంది చిన్నారులు వినియోగించుకోవడం జరిగిందని తరచూ జలుబు దగ్గుబారిన పడటం జీర్ణక్రియ అస్వస్థలు ఇమ్యూనిటీ తగ్గడం ఆకలి మందగించి సరిగా ఆహారం తీసుకోకపోవడం జ్ఞాపకశక్తి మందగించడం మానసిక శారీరక ఎదుగుదల లేకపోవడం లాంటి పిల్లలకు స్వర్ణ ప్రాసన అమృతంలా పని చేస్తుందని డాక్టర్ గంప లక్ష్మి డాక్టర్ నరేష్ లు తెలిపారు ఈ స్వర్ణప్రాసన చుక్కలు ప్రతినెల పుష్యమి నక్షత్రం రోజున వేయడం జరుగుతుందని కావున స్వర్ణ ప్రాసన కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని నిర్వహకులు డాక్టర్ గంప లక్ష్మి డాక్టర్ నరేష్ లు తెలియజేశారు

# బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించిన ఏనుగు మనోహర్ రెడ్డి



కోరుట్ల ఏప్రిల్ 07 (వుదయం ప్రతినిధి) భీమారం మండలం దేశాయిపేట గ్రామంలో ఇటీవల మరణించిన అన్నాడు బుధవా కుటుంబ సభ్యులైన గ్రామ శాఖ అధ్యక్షుడు లక్పతి రెడ్డి అంజమ్మ లను పరామర్శించిన భారత రాష్ట్ర సమితి పార్టీ సీనియర్ నాయకుడు వేములవాడ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఏనుగు మనోహర్ రెడ్డి ఈ పరామర్శలో ఏనుగు మనోహర్ రెడ్డి తో పాటు మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు క్యాతం సత్తిరెడ్డి నెల్లుట్ల ప్రభాకర్ నాంచారి రాజేందర్ ఈరవేణి గంగాధర్ దురిశెట్టి లక్ష్మణ్ గంగారెడ్డి నారాయణరెడ్డి మహేందర్ దేవయ్య తిరుపతి తదితరులు పాల్గొన్నారు

# దుబాయ్ లో అయిలాపూర్ వాసి మృతి...



కోరుట్ల ఏప్రిల్ 07 (వుదయం ప్రతినిధి) కోరుట్ల మండలం అయిలాపూర్ గ్రామానికి చెందిన గాజర్ల శ్రీనివాస్ గౌడ్ (55) ఆదివారం తన రూమ్ లో గుండెపోటుతో కన్నుమూశారు దీనితో గ్రామంలో విషాద ఛాయాలు నెలకొన్నాయి ఉపాధి కోసం చాలిచాలని జీతంతో గత 5సంవత్సరాల నుండి దుబాయ్ లోనే పని చేస్తున్నారు అయితే అతనికి ఇద్దరు ఆడపిల్లలు, ఒక కొడుకు ఉన్నారు శ్రీనివాస్ గౌడ్ మృతి వార్త తెలియడంతో కుటుంబ సభ్యులు కన్నీరు మున్నీరుగా విలపిస్తున్నారు అతని మృతదేహన్ని త్వరగా ఇండియా కు తీసుకురావాలని కుటుంబ సభ్యులు ఆత్మీయులు కోరుతున్నారు

# మహిళను లైంగికంగా వేధించే హత్య కేసులో నిందితుడికి జీవిత ఖైదీ..

### లక్ష 2 వేల రూపాయల జరిమానా...

జగిత్యాల ఏప్రిల్ 07 (వుదయం ప్రతినిధి) కొడిమెల పోలీస్ స్టేషన్ పరిధికి చెందిన వివాహిక మహిళను అదే గ్రామానికి చెందిన ఇల్లంతకుంట శ్రీధర్ (28) అనే వ్యక్తి తరచూ లైంగికంగా వేధిస్తూ ఉండేవాడు తేదీ 14 నాలుగో 2019 మధ్యాహ్నం సమయంలో వివాహిత ఇంట్లో ఎవరు లేని సమయంలో ఇంట్లోకి ప్రవేశించి లైంగిక కోరిక తీర్చమని వేధించగా లేదంటే చంపుతానాన్ని బెదిరించారు అందుకు ఆ వివాహేత ఒప్పుకోనందున శ్రీధర్ తన వెంట తెచ్చుకున్న కిరోసిన్ డబ్బాతో వచ్చి మహిళను చంపాలనే ఉద్దేశంతో ఆమెపై ఈరోజు పాటించారా ఈ ఘటనలో ఆ మహిళ తీవ్రంగా గాయపడగా పార్టీ మహిళను చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలించగా ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మరణించింది బాధితురాలి భర్త ఫిర్యాదు మేరకు కొడిమెల పోలీస్ స్టేషన్లో కేసు నమోదు చేశారు కేసు నమోదు చేసి దర్యాప్తు చేసిన పోలీసులు నిందితుడైన శ్రీధర్ ని కోర్టులో హాజరు పరచగా న్యాయమూర్తి నీలిమ నిందితుడికి జీవిత ఖైదీలతో పాటు ఒక లక్ష రెండు వేల రూపాయల జరిమానా విధిస్తూ తీర్పు వెల్లడించారు ఈ కేసులో పబ్లిక్ ప్రాసిక్యూటర్ గా మల్లికార్జున్ ఇన్వెస్టిగేషన్ ఆఫీసర్ గా నాగేందర్ కిషోర్ సి ఎం ఎస్ ఐగా శ్రీకాంత్ కోర్టు కానిస్టేబుల్ సాగర్ సిఎంఎస్ కానిస్టేబుల్ కిరణ్ %శ్రీబ% నిందితుడికి శిక్ష పడడంలో ఓటుకు సాక్షదారులు అందించడంలో ప్రముఖ పాత్ర వహించారు నిందితుడికి జైలు శిక్ష పడడంలో కృషి చేసిన పోలీసు అధికారులను జిల్లా సూపరెండెంట్ ఆఫ్ పోలీస్ అశోక్ కుమార్ అభినందించారు

# ప్రజావాణి దరఖాస్తులకు అధిక ప్రాధాన్యత ఇచ్చి పరిష్కరించాలి...

### ప్రజావాణి ఫిర్యాదులు :40

### జిల్లా కలెక్టర్ బి సత్య ప్రసాద్



జగిత్యాల ఏప్రిల్ 07 (వుదయం ప్రతినిధి) ప్రజావాణి కార్యక్రమంలో వచ్చే దరఖాస్తులకు అధిక ప్రాధాన్యత ఇచ్చి క్షేత్ర స్థాయిలో పరిశీలించి వెంటవెంటనే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ బి సత్య ప్రసాద్ సంబంధిత అధికారులను ఆదేశించారు సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని ఆడిటోరియంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి ఫిర్యాదులు వినతులను అదనపు కలెక్టర్ బిఎస్ లత తో కలసి కలెక్టర్ స్వయంగా స్వీకరించారు ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సమస్యల పరిష్కారం కోరుతూ జిల్లా కేంద్రంతో పాటు జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి ప్రజలు ఎన్నో వ్యయ ప్రయాసలకు ఓర్చి వస్తారని అధికారులు వారి శాఖల వారిగా స్వీకరించిన ఫిర్యాదులపై సానుకూలంగా వ్యవహరించడంతో పాటు సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలన్నారు అర్జీలను ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ పెండింగ్ లో ఉంచకుండా పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు కాగా ప్రజావాణి కార్యక్రమానికి మొత్తం 40 ఫిర్యాదులు వినతులు వచ్చాయని వాటిని వెంటనే సంబంధిత అధికారులను పరిష్కరించే విధంగా తగు చర్యలు తీసుకోవాలని సూచించారు ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ బిఎస్ లత ఆర్డీఓలు మధు సుధన్ జివాకర్ రెడ్డి శ్రీనివాస్ కలెక్టరేట్ ఏఓ హకీమ్ వివిధ జిల్లా అధికారులు తహసీల్దార్లు కలెక్టరేట్ పర్యవేక్షకులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# మెగా ఉచిత వైద్య శిబిరం..

### వైద్య శిబిరాన్ని సందర్శించిన కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు



కోరుట్ల ఏప్రిల్ 07 (వుదయం ప్రతినిధి) ప్రపంచ ఆరోగ్య దినోత్సవాన్ని పురస్కరించుకొని కోరుట్ల పట్టణ కింగ్స్ గార్డెన్లో కోరుట్ల ఇండియన్ మెడికల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మెగా ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు ఇట్టి వైద్య శిబిరానికి ముఖ్యఅతిథిగా కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు విచ్చేశారు ఈ సందర్భంగా వైద్య శిబిరాన్ని సందర్శించిన అనంతరం ఆయన మాట్లాడుతూ కోరుట్ల ఇండియన్ మెడికల్ అసోసియేషన్ జమాతే ఇస్లామి హిందూ గైనకాలజీ ఆధ్వర్యంలో ఇలాంటి ఉచిత వైద్య శిబిరం నిర్వహించడం చాలా సంతోషకరమన్నారు ఇలాంటి వైద్య శిబిరాలు మునుముందు మరెన్నో నిర్వహించాలని కోరారు ఎలాంటి అవసరం ఉన్నా తాను అన్ని విధాలా అండగా ఉంటానన్నారు అనంతరం ఉచిత మందిర పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు అంతేకాకుండా తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బాధ్యతలు స్వీకరించిన అనంతరం రాష్ట్రవ్యాప్తంగా ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా ప్రతి పేదవాడికి అందజేస్తున్నామని ఇప్పటివరకు కోరుట్ల నియోజకవర్గంలో రెండు కోట్ల రూపాయల వరకు ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా ఆర్థిక సహాయం అందజేయడం జరిగిందన్నారు ఈ కార్యక్రమంలో కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు తో పాటు ఐఎంఏ ఇట్టి వైద్య శిబిరంలో కెమాంగ్స్ అధ్యక్షురాలు డాక్టర్ స్వీటీ అనుప్ రావు ఐఎంఏ వైద్యులు డాక్టర్ అనుప్ రావు డాక్టర్ రేగొండ రాజేష్ డాక్టర్ జోష్న డాక్టర్ శృతి డాక్టర్ అనురాధ జగదీశ్వర్ డాక్టర్ దీప్తి డాక్టర్ అవినాష్ డాక్టర్ వేణుగోపాల్ డాక్టర్ మధుశ్రీ డాక్టర్ వోడ్నాల నరేష్ డాక్టర్ ముక్క ఇంద్రనీల్ డాక్టర్ గీత ఇంద్రనీల్ డాక్టర్ అనురాగ్ డాక్టర్ మహదేవ్ డాక్టర్ రమేష్ డాక్టర్ గంద్ర కేశవ అన్వేష్ డాక్టర్ మనోహర్ డాక్టర్ సోమేష్ కోరుట్ల పట్టణానికి చెందిన వైద్యులు మాజీ కౌన్సిలర్లు స్థానిక నాయకులు జమాతే ఇస్లామీ హిందూ ఉమెన్స్ వింగ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

# ఆర్థిక ఇబ్బందులతో గోదావరిలో దూకి వ్యక్తి ఆత్మహత్య



ధర్మపురి ఏప్రిల్ 07(వుదయం విలేకరి): ఆర్థిక ఇబ్బందులతో గోదావరిలో దూకి వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న ఘటన సోమవారం రాయపట్నం వద్ద చోటుచేసుకుంది. పోలీసులు తెలిసిన వివరాల ప్రకారం మందమర్రి పట్టణానికి చెందిన మహమ్మద్ అలీ అహ్మద్ అను వ్యక్తి వచ్చి మృతుడు తన కొడుకు అని అతని పేరు మహమ్మద్ హషాం అహ్మద్ (45) అని,అతను గత కొద్ది రోజులుగా ఆర్థిక ఇబ్బందులతో బాధపడుతూ ఇంటి నుండి రాయ పట్నం బ్రిడ్జి వద్ద కు వచ్చి గోదావరిలో దూకి ఆత్మహత్య చేసుకున్నాడు. మృతుని తండ్రి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి,పంచనామ నిర్వహించి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై ఉదయ్ కుమార్ తెలిపారు.

# భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



కోరుట్ల ఏప్రిల్ 07 (వుదయం ప్రతినిధి) భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా బిజెపి కోరుట్ల పట్టణ శాఖ ఆధ్వర్యంలో స్థానిక వెంకటేశ్వర స్వామి దేవాలయ ప్రాంగణంలో ఆవిర్భావ దినోత్సవం వేడుకలు భారతీయ జనతా పార్టీ జెండా ఎగురవేసి మిఠాయిలు పంచుకొని నిర్వహించుకున్నారు ఇట్టి కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బీజేపీ జగిత్యాల జిల్లా అధ్యక్షులు డాక్టర్ రాచకొండ యాదగిరి బాబు విచ్చేసి మాట్లాడుతూ మన పార్టీ వ్యవస్థాపనకు పునాదులు వేసిన డాక్టర్ శ్యామ ప్రకాష్ ముఖర్జీ దీన్ దయాల్ ఉ పాధ్యాయ అటల్ జి ఎల్ కే అద్వానీ వారు అప్పుడు కష్టపడి చేసిన ఫలితం ఇప్పుడు పార్టీ ఇంత బలోపేతంగా తయారైందన్నారు అలాగే ప్రతి కార్యకర్త కూడా రాబోయే స్థానిక ఎన్నికలలో రాగద్వేషాలు లేకుండా పార్టీ గెలుపే లక్ష్యంగా పని చేసి ప్రతి గ్రామంలో సచివాలయం పై బిజెపి జెండా ఉండేలా ప్రతి పట్టణంలో మున్సిపాలిటీ పై బీజేపీ జెండా ఎగురవేసేలా కార్యాచరణ రూపొందించుకోవాలని అలాగే ఎంపీటీసీ జడ్పిటిసి మొదలగు అన్ని పదవులు బిజెపి కైవసం అయ్యేలా ప్రతి కార్యకర్త తమ బాధ్యతగా అంకితభావంతో పని చేయాలని సూచించారు తదనంతరం స్థానిక వెంకటేశ్వర స్వామి దేవాలయంలో శ్రీ సీతారామ స్వామి ఆలయాన్ని దర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు అనంతరం పట్టణంలోని పాత బస్టాండ్ సమీపంలో చాయ్ పె చర్చ నిర్వహించి పట్టణ కార్యకర్తల నాయకులతో పార్టీ భవిష్యత్తు కార్యచరణ పై అభిప్రాయ సేకరణలు తీసుకున్నారు ఈకార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు బింగి వెంకటేష్ రాష్ట్ర ఓబిసి మోర్చా ఉపాధ్యక్షులు రుద్ర శ్రీనివాస్ బిజెపి నియోజకవర్గ నాయకులు డాక్టర్ వెంకట్ రెడ్డి పార్లమెంట్ కో కన్వీనర్ గుంటుక సదాశివ్ పట్టణ ప్రధాన కార్యదర్శిలు ఇట్యాల నవీన్ చెట్లపెల్లి సాగర్ జిల్లా నాయకులు సుదవేణి మహేష్ ఇందూరు తిరుమల వాసు కస్తూరి లక్ష్మీనారాయణ పట్టణ మాజీ అధ్యక్షులు చిరుమల్ల ధనంజయ్ రాచమడుగు శ్రీనివాసరావు జక్కుల జగదీశ్వర్ మాజీ కౌన్సిలర్లు పెండెం గణేష్ మాడవేణి నరేష్ పట్టణ ఉపాధ్యక్షులు ఎర్ర రాజేందర్ కంఠం ఉదయ్ ఒల్లోజి నాగేష్ ఏళ్లాల నారాయణ రెడ్డి కలాల సాయిచంద్ పోతుగంటి శ్రీనివాస్ బెక్కం అశోక్ సాగిడే మహేష్ అక్కినపల్లి వెంకటరమణ రాధారపు సత్యనారాయణ మిట్టపల్లి రవీందర్ పట్టణ బూత్ అధ్యక్షులు శక్తి కేంద్ర ఇన్చార్జిలు వివిధ మోర్చాల నాయకులు భారతీయ జనతా పార్టీ కుటుంబ సభ్యులు పాల్గొని ఆవిర్భావ దినోత్సవం నిర్వహించుకున్నారు

# రాజ్యాంగ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత...


### కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు
### కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు






కోరుట్ల ఏప్రిల్ 07 (వుదయం ప్రతినిధి) మెట్పల్లి మండలం ఆత్మకూరు ఆత్మ నగర్ గ్రామాల్లో అఖిల భారత కాంగ్రెస్ కమిటీ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ లు ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జై బాపు జై భీమ్ జై సంవిధాన్ రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్ర ఆత్మకూర్ గ్రామ శాఖ అధ్యక్షులు దిలీప్ గౌడ్ ఆత్మా నగర్ గ్రామ శాఖ అధ్యక్షులు శేఖర్ ల ఆధ్వర్యంలో నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ జువ్వాడి నర్సింగరావు కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు విచ్చేశారు ఈ సందర్భంగా జై బాపు జై భీమ్ జై సంవిధాన్ కార్యక్రమం పై ప్రతిజ్ఞ చేయించారు అనంతరం వారు మాట్లాడుతూ రాజ్యాంగాన్ని అత్యంత పవిత్రమైనదిగా ప్రపంచంలోనే గొప్ప రాజ్యాంగంగా భావిస్తామని సార్వభౌమత్వ సామ్యవాద లౌకిక ప్రజాస్వామ్య గణతంత్ర రాజ్యాంగ నిర్మించుకోవడానికి సాంఘిక ఆర్థిక రాజకీయ న్యాయాన్ని ఆలోచన భావ ప్రకటనను అంతస్తులును అవకాశాల్లోనూ మానవత్వాన్ని కల్పించడానికి కులమాత ప్రాంత వర్మ లింగ ధనిక పేద లాంటి ఏ రకమైన భేదాలు లేకుండా అందరికీ సమాన హక్కులు బాధ్యతలు రాజ్యాంగ కల్పించిందని ఇటీవల పరిమాణాలు రాజ్యాంగ స్ఫూర్తిని దెబ్బతీస్తూ రాజ్యాంగ విలువలను కాలరాస్తూ సమాజంలో అసాధ్యులే నెలకొల్పుతున్నాయని విభేదాలు సృష్టిస్తూ రాజకీయం మనగాడ కోసం విద్వేషాలు రెచ్చగొడుతున్నాయన్నారు ఇలాంటి తరుణంలో శాంతి అహింసను మూల సూత్రాలుగా మనకు బోధించే మహాత్ముడి స్ఫూర్తిగా మనసులంతా ఒకటే అంటూ రాజ్యాంగంలో అందరికీ సమాన హక్కులు కల్పించడానికి డాక్టర్ బాబాసాహెబ్ ఆశయాలను అమలు చేస్తూ రాజ్యాంగాన్ని కాపాడుకోవడానికి చిత్తశుద్ధితో అంకితభావంతో అహర్నిశలు కృషి చేయాలన్నారు రాజ్యాంగాన్ని రచించింది కాంగ్రెస్ పార్టీ అని ప్రత్యేక తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చింది కాంగ్రెస్ పార్టీ అని రాజ్యాంగాన్ని పరిరక్షించేది కూడా కాంగ్రెస్ పార్టీ యేనన్నారు అలాంటి కాంగ్రెస్ పార్టీ చేపడుతున్న జై బాబు జై భీమ్ జై సమ్మిదాన కార్యక్రమాన్ని గ్రామ గ్రామాన ఇంటింటికి తీసుకెళ్లి కాంగ్రెస్ పార్టీ చేపడుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాలని సూచించారు రాబోయే రోజుల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే అన్ని వర్గాల ప్రజలకు మేలు జరుగుతుందని కాబట్టి ప్రతి ఒక్కరు కాంగ్రెస్ పార్టీ చేపడుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ ప్రతి గ్రామంలో ర్యాలీ నిర్వహించాలన్నారు కాంగ్రెస్ పార్టీ అంటేనే పేద ప్రజల అభివృద్ధి సంక్షేమం కోసం కృషి చేసే పార్టీ అని అన్నారు కాంగ్రెస్ పార్టీ చేపట్టి అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ గెలుపే లక్ష్యంగా కార్యకర్తలు సైనికుల్లా కృషి చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ జువ్వాడి నర్సింగరావు కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు ఆత్మకూరు గ్రామ శాఖ అధ్యక్షులు దిలీప్ గౌడ్ ఆత్మ నగర్ గ్రామ శాఖ అధ్యక్షులు శేఖర్ మెట్పల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అంజిరెడ్డి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు అల్లూరి మహేందర్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు గ్రామ ప్రజలు యువకులు తదితరులు పాల్గొన్నారు

# రంగు కస్తూరి బాయమ్మ ధన్యజీవి నివాళులర్పించిన సిపిఐ నేతలు



మధిర ఏప్రిల్ 7 ( వుదయం ప్రతినిధి) తన పిల్లలను సమాజంపట్ల గౌర మర్యాదలతో మెదిలే పౌరులుగా తీర్చిదిద్దిన రంగు కస్తూరి బాయమ్మ ధన్యజీవి అని సిపిఐ నేతలు అన్నారు. మధిర మున్సిపాలిటీ పరిధి మడుపల్లి సిపిఐ గ్రామ శాఖ మాజీ కార్యదర్శి రంగు నాగ కృష్ణ తల్లి రంగు కస్తూరి బాయమ్మ ప్రథమ వర్ధంతి వారి స్వగృహంలో సోమవారం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న సిపిఐ నేతలు పంగా శేషగిరిరావు,తలారి రమేష్, మడుపల్లి లక్ష్మణ్, కొండూరి నాగేశ్వరరావు,జిల్లా బ్రహ్మం,అన్నవరపు అయ్యప్ప తదితరులు కస్తూరి బాయమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

# బార్ అసోసియేషన్ నూతన అధ్యక్షులుగా కంటి మోహన్ రెడ్డి



మేట్ పల్లి ఏప్రిల్ 07 (వుదయం విలేఖరి) మెట్పల్లి బార్ అసోసియేషన్ నూతన అధ్యక్షులుగా కంతి మోహన్ రెడ్డి ప్రధాన కార్యదర్శిగా పసునూరి శ్రీనివాస్ ఉపాధ్యక్షులుగా తోగిటి రాజశేఖర్ లు ఎన్నికైనట్లు ఎన్నికల అధికారులు మగ్గిడి వెంకట నర్సయ్య సోమ భూమేశ్వర్ వడ్డేపల్లి శ్రీనివాస్ కోటగిరి వెంకటస్వామిలు తెలిపారు ఈ సందర్భంగా నూతన అధ్యక్షులు కంతి మోహన్ రెడ్డి మాట్లాడుతూ 2025 – 26 సంవత్సరానికి బార్ కౌన్సిల్ ఉత్తర్వుల మేరకు సోమవారం ఎన్నికలు నిర్వహించడం జరిగిందని మొత్తం 177 మంది న్యాయవాదులకు 135 మంది న్యాయవాదులు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారని జాయింట్ కార్యదర్శిగా గజల్లి రామ్ దాస్ కోశాధికారిగా పడిగెల శ్రీనివాస్ క్రీడా కార్యదర్శిగా బిగుల్లా శంకర్ లైబ్రరీ కార్యదర్శిగా పులి నర్సయ్యలు ఎన్నికయ్యారన్నారు మహిళా ప్రతినిధిగా ఆకుల మానస కల్చరల్ కార్యదర్శిగా మేడి చెల్మెల సుమలత సీనియర్ ఈసీ మెంబర్గా శేఖర్ సత్యనారాయణ నర్సగౌడ్ జూనియర్ ఈసీ మెంబర్లుగా గంగాధర్ గోపి వెంకటేష్ లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారున్నారు ఎన్నికైన కార్యవర్గం చేత ప్రమాణ స్వీకారం చేయించి అనంతరం ఎన్నికల ధ్రువీకర పత్రాలను అందజేశారు ఈ కార్యక్రమంలో నూతన బార్ అసోసియేషన్ అధ్యక్షులు కంతి మోహన్ రెడ్డి ప్రధాన కార్యదర్శి పసునూరి శ్రీనివాస్ ఉపాధ్యక్షులు తోగిటి రాజశేఖర్ ఎన్నికల అధికారులు మగ్గిడి వెంకట నర్సయ్య సోమ భూమేశ్వర్ వడ్డేపల్లి శ్రీనివాస్ కోటగిరి వెంకటస్వామి నూతన కార్యవర్గ సభ్యులు ఇతర న్యాయవాదులు తదితరులు పాల్గొన్నారు

# [redacted]ను రెగ్యులర్ చేయాలి

### జీవో నెంబర్ 65 ను సవరించాలి
### క్లాస్ ఫోర్ ఉద్యోగులకు పదోన్నతి కల్పించాలి
### ఆయుష్ ఉద్యోగుల సంఘం ఉమ్మడి ఖమ్మం జిల్లా అధ్యక్షులు కందుల రాంబాబు



మధిర ఏప్రిల్ 7 (వుదయం ప్రతినిధి) ఆయుష్ శాఖలో 20 సంవత్సరాలుగా కాంట్రాక్ట్ ప్రాతిపదికన విధులు నిర్వహిస్తున్న కాంపౌండర్ లను రెగ్యులర్ చేయాలని ఉమ్మడి ఖమ్మం జిల్లా ఆయుష్ ఉ ద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు కందుల రాంబాబు కోరారు. సోమవారం మధిరలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం గత నెల మార్చి 28న విడుదల చేసిన 65 జీవో ని సవరించాలన్నారు. ఆయుష్ ఉద్యోగులకు ఈ జీవో గుదిబండగా మారిందన్నారు. 20 సంవత్సరాల క్రితం అప్పటి జీవో ప్రకారం ఆయుష్ శాఖలో కాంట్రాక్టు ప్రాతిపదికన రాష్ట్రవ్యాప్తంగా 59 మంది ఉద్యోగాలు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. అంతేకాకుండా వారికి ఆయుష్ శాఖ ఆధ్వర్యంలో ఒక సంవత్సరం సర్టిఫికెట్ కోర్సును కూడా పూర్తి చేశారన్నారు. ఒక్క రోజు కూడా గ్యాప్ లేకుండా 20 సంవత్సరాలుగా ట్రెజరీ ద్వారా జీతాలు తీసుకుంటూ ఉద్యోగాలు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. ప్రభుత్వం తాజాగా విడుదల చేసిన జీవోలో కాంట్రాక్ట్ ఆయుర్వేద కాంపౌండర్లకు, బీఫార్మసీ డి ఫార్మసీ ఉండాలని నిబంధన తెచ్చారన్నారు. ఈ జీవోలో 20 సంవత్సరాల నుండి పనిచేస్తున్న ఆయుష్ కాంట్రాక్టు కాంపౌండర్లకు వర్తింపు చేయాలని చెప్పటం ప్రభుత్వ ఉద్యోగ సర్వీస్ నిబంధనలకు వ్యతిరేకమన్నారు. ఏ ప్రభుత్వం అయినా కొత్తగా జీవో తీసుకువస్తే కొత్తగా చేపట్టబోయే నియామకాలకు ఆ నిబంధనను వర్తింప చేస్తారని ఆయన వివరించారు. 65 జీఓ అనేక లోపాలతో ఉన్నదన్నారు. దీనిపై మరోసారి పరిశీలన చేయవలసిందిగా ఆయన కోరారు.